మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 24 మే 2024 — పేజీలు 8

# ఇది రాజకీయ హత్యే

- ఐదు నెలల వ్యవధిలో నియోజకవర్గంలో రెండు హత్యలు
- పోలీస్ వ్యవస్థపై నమ్మకం లేదు ప్రత్యేక జ్యుడిషియల్ విచారణ చేపట్టాలి
- ఇది ప్రజాపాలన కాదు ప్రతికారపాలన
- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్





హత్యకు గురైన శ్రీధర్ రెడ్డి

**చిన్నంబావి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నేత బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య ముమ్మాటికీ రాజకీయ హత్యనే అని బిఆర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీది ప్రజాపాల నకదు ప్రతీకార పాలనగా కొనసాగుతుందని విమర్శించారు. శ్రీధర్ రెడ్డి హత్య పాశవిక,అమణుశమైన దారుణమైన ఘతకంగా పేర్కొన్నారు ఈ హత్య కాంగ్రెస్ పార్టీ నుంచి కొల్లాపూర్ ఎమ్మెల్యే గా గెలిచిన మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు బాధ్యత తీసుకోవాలి. ఎందుకంటే కొల్లాపూర్ లో ఇది మొదటి హత్య కాదాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకు ప్రజాపాలన కానీ చేస్తున్నది ప్రతికారపాలన, ప్రతికరంతో రగిలిపోతు ఎన్నికల్లో మంత్రికి వత్తాసు పలకలేదో వారిమీద ప్రతీకారం తీర్చుకునే దిక్కుమాలిన పాలన కాంగ్రెస్ పాలన. ఈ దారుణ మైన హత్యకు ప్రధానంగా బాధ్యత తీసుకోవాల్సింది ఈ ప్రభుత్వమే. ఈ హత్య సంఘటన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిమాండ్ చేస్తున్నది తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడలేని ఫ్యాక్షన్ సాంస్కృతిని ఈ మంత్రి కొల్లాపూర్ లో తీసుకొచ్చారని తేలిపరు. జనవరి నెలలో మల్లేష్ మృతికి కారణమైన ఈ రోజు జరిగిన శ్రీధర్ రెడ్డి హత్య సంఘటనకు కూడా మంత్రి కరంమయ్యారని పేర్కొన్నారు ఒకటే నియజకవర్గంలో నాలుగు నెలలోనే రెండు రాజకీయ హత్యలు జరిగినవంటే మంత్రి ప్రోద్భలం,ప్రమేయం లేకుండా ఆయన అనుచరులు ఇంత దారుణానికి తెగబడరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే శ్రీధర్ రెడ్డి హత్య విషయంలో ముందుగా మంత్రి కృష్ణ రావు ను బర్తరఫ్ చేసి తమ చిత్త శుద్ధిని చాటుకోవలన్నారు.

- హత్యలపై నిజమైన విచారణ జరుపుతారని పోలిస్ లపై నమ్మకం లేదని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసెల

2లో



ర్యాలీ గా వెళుతున్న కెటిఆర్, మాజీ ఎమ్మెల్యే లు

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## - కలెక్టర్





**గోపాలపేట మేజర్ న్యూస్ :** వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు గురువారం గోపాలపేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కేంద్రానికి తెచ్చిన వెంటనే పేమెంట్ చేసి సంచుల్లో నింపాలని ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని టార్ప లిన్ కవర్ తో క ప్పాలని తెలిపారు కేంద్రానికి దాన్యం వచ్చిన వెంటనే హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని బరువు కొలిచే యంత్రాలు గని బ్యాగులు తేమకులు యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఇప్పటివరకు రైతుల నుంచి ఎంత ధాన్యం కొనుగోలు చేశారు తరలించిన దాన్యం తదితర విషయాలను ఇన్చార్జిలని అడిగి తెలుసుకున్నారు దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ లకు సూచించారు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి రెండు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోడబ్బులు జమఅయ్యేవిధంగాచర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో శంకర్ నాయక్ ఎంపీ హుసేనప్ప ఏపీఓ నరేందర్ ఏపీఎం చంద్రకళ గ్రామ కార్యదర్శి బాలరాజు ఉన్నారు

# కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

**- 2023-24 యాసంగి సీజన్ వడ్ల కొనుగోలు - జిల్లావ్యాప్తంగా 191 కేంద్రాలు ఏర్పాటు**
**- 116 కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభం - 3,771 మంది రైతులకు రూ॥ 38 కోట్లు చెల్లింపు**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** యాసంగి సీజన్ 2023-24లో రైతులు పండించిన వరి ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లావ్యాప్తంగా 191 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సన్నరకం వడ్లకు 500 రూ॥లు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికిని వచ్చే సీజన్ నుండి ఇది ప్రారంభం అవుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. రైతులు పండించిన వరిధాన్యంకు ప్రభుత్వం తరపున గ్రేడ్ ఎ రకం ధాన్యానికి క్వింటాల్‌కు 2203 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నారు. అదే విధంగా కామన్ గ్రేడ్ రకం వడ్లను 2183 కనీస మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి అందుబాటులో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు

మిగతా 2లో

# నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** శ్రీ లక్ష్మీనరసింహ దేవాలయంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ పూజారులైన రఘురామ చారి, రాఘవేంద్రరావు, గురురాజా, ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి రవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, ఎంపిటిసిలు రోజా జగన్ గౌడ్, మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, రాము నాయక్, గౌస్, పి. శేఖర్, నరేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిఎస్ పిఎస్ సి గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించనున్న టీఎస్పీఎస్సీ గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా నుండి 5231 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వారికోసం 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, 10:00 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలో ఎట్టి పరిస్థితిలో అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్, ఓటర్ ఐడి, పాన్ కార్డ్ లాంటి గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలని ప్రకటనలో కోరారు. పరీక్ష పకడ్బందీగా నిర్వహణ కోసం నలుగురు రూట్ ఆఫీసర్లను, నలుగురు ఫ్లయింగ్ స్కాడ్ బృందాలతో పాటు 51 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, 14 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకుంటారని, పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి గుర్తింపు కార్డు లేకుండా ఎవరిని కూడా అనుమతించబడదని తెలియజేశారు.




## ఇది రాజకీయ హత్యే

(మొదటి పేజీ తరువాయి)



లేదా వరుస హత్యలపై ఒక జ్యూడిషియల్ విచార ణకు కాల్ చేయడమా ఈ రకంగానైన ప్రభుత్వం చిత్త శుద్దిని చాటుకోవ లన్నారు. ఈ హత్య సంఘటనలో మంత్రి, ప్రభుత్వ ప్రమేయం లేకుంటే నిష్పక్షపాతంగా విచారణ జరగటానికి సహకిరించాలన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో కొత్తగా హింసాయుతమైన సాంస్కృతి కొనసుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులకు తెగపడుతున్నా పోలిస్ లు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారూ అవసరమైతే పోలిస్ క్యాంపులు పెట్టి దాడులను అదుపు చేయాలని, ఈ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాతంగా ప్రకతించి ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరగకూడదని

● పది రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర డిజిపి ని కలిసి వినతి పత్రాన్ని అందిచినట్లు తెలిపారు. కానీ పోలిస్ లు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శించారు. ఈ హత్య సంఘటనపై నిర్లక్ష్యం గా వ్యహరించిన స్థానిక ఎస్సైని సస్పెండ్ చేసి, బాద్యులైన పోలిస్ అధికారులపైన చర్య తీసుకోవాలి లేదా ఎస్సై పై జ్యూడిషియల్ విచారణ ఆర్డర్ చేయాలని ఈ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకిటించాలని, మంత్రి జూపల్లి కృష్ణ రావు ను వెంటనే బర్తరఫ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. బిఆర్ఎస్ నాయకులపై ఈ రకంగానే హత్యలకు, దాడులకు పాల్పడితే ముఖ్యమంత్రి మురకత్వం కాంగ్రెస్ పార్టీ పిచ్చితనం అవుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పాలించిన ఎలాంటి రాజకీయ హత్యలు చేయలేద న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే లు హర్షవర్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, అలా వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీ అబ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రంగినేని అభిలాష్ రావు, ఎంపిపి సోమేశ్వరమ్మ, జడ్పీటీసీ వెంకట్రామమ్మ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా పౌర సరఫరాల మెనేజర్ ప్రవీన్ కుమార్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 191 కేంద్రాలు ఏర్పాటు చేయగా గురువారం నాటికి జిల్లావ్యాప్తంగా 116 సెంటర్లలో వడ్లు మద్దతు ధరపై కొంటున్నారు. 3771 మంది రైతులు 20 వేల 93 మెట్రిక్ టన్నుల వరిధాన్యంను పండించారు. ఇందులో కొనుగోలు కేంద్రాలలో యంయస్‌పి ధరపై 3246 మంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ॥ 38 కోట్ల 18 లక్షల చెల్లింపు జరిగాయి. ఇదిలా ఉండగా గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ వరి ధాన్యాంను కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వడ్లలో మేలురకం, సాధారణ రకం క్షున్నంగా పరిశీలించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, అదేవిధంగా ఎప్పటికిప్పుడు చెల్లింపులు జరిగేలాచూడాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలో తెల్లవారుజామున అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మాధవ రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణానికి చెందిన మహ్మద్ యూసుఫ్, అదేవిధంగా ఎల్లికల్ గ్రామానికి చెందిన దొడ్డ కృష్ణ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగ్గ సమాచారంతో ఏఎస్ఐ హనుమంత్ రెడ్డి పట్టుకోవడం జరిగిందని తెలిపారు, అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యల తప్పవని హెచ్చరించారు.

## టిఆర్ఎస్ నేత శ్రీధర్ రెడ్డి మృతికి కారణమైన వారిని శిక్షించాలి : మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎముక జంగయ్య డిమాం డ్ చేశారు. గురువారం కల్వకుర్తిలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనలేకనే హత్య చేయడం బాధాకరమన్నారు, హత్య వెనుక ఉన్న బడా రాజకీయ నాయకులతో పాటు హత్య చేసిన వారిపై హత్యా నేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు, మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే, కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు, శ్రీధర్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు ఎముక జంగయ్య డిమాండ్ చేశారు.

## అర్బన్ రైస్ విల్లా వెంచర్ ఆర్చి పనులను నిలిపివేసిన అధికారులు





**బాలానగర్ మేజర్ న్యూస్** బాలానగర్ మండలం చెన్నంగుల గడ్డ తండా గ్రామ పంచాయతీ సమీపం లో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ రైస్ విల్లా (వెంచర్) యాజమాన్యం తమ వెంచర్ ముఖద్వారం వద్ద నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణ పనులను పంచాయతీరాజ్ శాఖ డీఈ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీఓ విజయ కుమారి తదితర అధికారులు నిలిపివేశారు. నిబంధనలను అతిక్రమించి ఆర్చి నిర్మాణ పనులు చేపడుతుందని, తద్వారా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని బుధవారం జాలుగడ్డ తండాకు చెందిన రవి నాయక్ గుండెడ్ నర్సింహా రెడ్డి సంబందిత అధికారుల దృష్టికీ తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. మాస్టర్ ప్లాన్ అంటూ మభ్యపెడుతూ వెంచర్ నిర్వాహకులు రోడ్డును కబ్జా చేస్తున్నారని, ప్రమాదాలకు నిలయంగా ఉన్న ఈ మలుపును మరింత జటిలం చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. దీనిపై స్పందించిన అధికారులు గురువారం స్పందించారు. ప్రస్తుతమున్న రోడ్డు మధ్య నుంచి 33½ ఫీట్లు వదులుకొని వెంచర్ నిర్వాహకులు తమ నిర్మాణ పనులు కొనసాగించవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహారెడ్డి, రవి నాయక్, మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 33 కేవి విద్యుత్ లైన్ మరమ్మత్తు ప్రారంభించిన విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీశైలం



**రేవల్లి మేజర్‌న్యూస్:** రానున్న వర్షా కాలం నేపథ్యంలో మండల పరిధిలో ఎలాంటి విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా ఉండేందుకు మండల విద్యుత్ శాఖ ఏఈశ్రీశైలం ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.వాటిలో భాగంగా వనపర్తి లోని విద్యుత్ ముఖ్య ఉపకేంద్రం నుండి మండలాల్లోని ఉన్న చెన్నరం,రేవల్లి,బండరాయి పకులా గ్రామాల్లో ఉన్న ఉపకేంద్రలకు విద్యుత్ సరఫరా చేసే 33 కే వి విద్యుత్ లైన్ 40 సంవత్సరాల క్రితం వేసినారు,కాగా అప్పటి విద్యుత్ వాడుక నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు మధ్య సుమారు 120 మీటర్ దూరం తో వేశారు,కానీ నేటి విద్యుత్ వినియోగం విపరీతంగా పెరగడం వల్ల విద్యుత్ లైన్ లోనీ తీగలు తీవ్ర వొత్తిడి గురై గాలులు ,వర్షాలకు ఒకదానికి మరొకటి తగిలి విద్యుత్ సరఫరా అటకం కలిగిస్తున్నాయి, ఈ సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీశైలం లైన్ లో ఉన్న స్తంభాల మధ్య ఇంటర్మీడియట్ స్తంబాలు ఏర్పరచి విద్యుత్ తిగల సరిచేయాలని పై అధికారులకు సూచించారు.అందుకు వారు అంగీకారం తెలపడం తో వనపర్తి నుండి బండరాయి పాకుల ఉపకెంద్రం వరకు సుమారు 96 ఇంటర్మీడియట్ స్తంబాలు నూతనంగా ఏర్పాటు చేయుటకు విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీశైలం గురువారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీశైలం మాట్లాడుతూ అప్పట్లో దూరం ఎక్కువగా స్తంభాలు పతడం తో అధిక విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్ లైన్ లో తరచూ సరఫరా సమస్యలు వస్తున్నాయి అని,ఇప్పుడు ఈ ఇంటర్మీడియట్ స్తంబాలు పాతడం వల్ల లైన్ పై వత్తిడి భారం తగ్గి మెరుగైన సరఫరా చేయగలం అని తెలిపారు.అందుకు సకాలంలో స్పందించి సహకరించిన పై అధికారులకు పత్రిక ముఖంగా ధన్యవాదాలు చెప్పారు.

## భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - ముంపు బాధిత గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు వేగవంతం చేయాలి - కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆయా విభాగాల కింద చేపడుతున్న భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ, ముంపు గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు పై గురువారం ఉదయం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్‌హాల్లో కలెక్టర్ వారాంతపు సమీక్ష నిర్వహించారు. భూసేకరణ విషయాలలో అధికారులకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. భూసేకరణ, పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు విషయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ కాలువలు, చెరువు కాలువల స్థితిగతులను ముందుగానే తెలుసుకొని అవసరమైన మరమ్మతులు చేసేవిధంగా లష్కర్లను పంపించాలని ఇరిగేషన్ అధికారిని ఆదేశించారు. చెరువు కింద ఉన్న భూములు కబ్జా కాకుండా పరిరక్షించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఇరిగేషన్ శాఖకు చేసిందిన ఇంజనీర్లు, భూసేకరణ విభాగం నుండి గోకుల్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నేత దారుణ హత్య





**చిన్నంబావి మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ నేత బొడ్డు శ్రీధర్ రెడ్డి (50) దారుణ హత్యకు గురైన సంఘటన వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి తన సొంత నివాసం పక్కన ఉన్న కల్లం దొడ్డిలో నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు మారణ ఆయుధాలతో అతి కిరాతకంగా నరికి హత్య చేశారని తెలిపారు, ఈ సంఘటన పోలీసులకు తెలియడంతో డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, సి ఐ నాగభూషన్ రావు బృదంతో గ్రామానికి చెరుకోని హత్య జరిగిన సంఘటన పై విచారణ చేపట్టారు. హత్యకు గల కారణాలను క్లూస్ టీం, స్క్వాడ్ బృందలతో తనిఖీ చేపట్టారు. మృతిని కుటుంభం సభ్యుల పిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతిదేహాన్ని చిన్నంబావి చౌరస్తా తీసుకొచ్చి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో దుండగులను శిక్షించాలని ఆందోళన చేపట్టారు. ఈ హత్య మంత్రి కృష్ణ రావు అనుచరులు చేశారని వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందించారు. ఈనెల 18 ,19 ,20వ తేదీలలో గోవా రాష్ట్రంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలలో 4 దేశాలకు సంబంధించి 28 రాష్ట్రాల నుంచి 1200 మంది విద్యార్థులు ఈ కరాటే పోటీలలో పాల్గొన్నట్లు మాస్టర్ మహేష్ తెలిపారు. 1200 మందిలో అండర్ 14, అబోవ్ 14, అండర్ 21, అబోవ్ 21, విభాగాలలో విద్యార్థులు వినయ్ కుమార్, శివప్రసాద్, తరుణ్, మహేష్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించాం ని మాస్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విద్యార్థులను గోల్డ్ మెడల్, ప్రశంసపత్రాలతో సన్మానించి అభినందించారు. క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని ఈ చిన్నారులు నిరూపించారని, విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. రేవల్లి మండల నాయకుడు జయపాల్ రెడ్డి,మాస్టర్ మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు: డిఎస్పీ ఎన్ లింగయ్య



**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** ఈనెల 24 నుండి జూన్ 3 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నారాయణపేట జిల్లాలో నిర్వహించే 10 పరీక్షకేంద్రల వద్ద 144 సిఆర్పిసి సెక్షన్ విదించడం జరిగిందని డీఎస్పీ ఎన్ లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు పరిక్షసమయంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్న పత్రాలు పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయా లని అదికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికే గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని డీఎస్పీ సూచించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**వంగూరు మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో సన్నాయి వాయిద్యాలతో అనేక భక్తజన సందోహం మధ్యన కళ్యాణం చూడముచ్చటగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టూ పక్కల గ్రామాల భక్తులు విచ్చేసి తిలకించారు. అనంతరం భక్తులందరూ శ్రీ లక్ష్మీనంసింహస్వామి దేవతమూర్తులకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దేవస్థాన నిర్వాహకులు రాజయ్య స్వామి ఆధ్వర్యంలో దాతలు కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2003 బ్యాచ్ కు చెందిన పోతేపల్లి గోవర్ధన్ ఇటీవల మృతిచెందారు. గురువారం తోటి స్నేహితులు మానవతా దృక్పథంతో తమవంతు సాయంగా 17,500 రూపాయలు, ఒక క్వింటాల్ బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు, ఆపద సమయంలో ఒకరికొకరు సహాయం చేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పర్షపాకుల శేఖర్, జహంగీర్, నిరంజన్, జాఫర్, చలమంద, శ్రీను, శివ, శ్రీను తదితరులు ఉన్నారు.

## వడ దెబ్బతో వ్యక్తి మృతి ,మేఘన్న అభయ హస్తం ద్వారా ఆర్థిక సహాయం



**రేవల్లి మేజర్ న్యూస్ :** వడ దెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కేశంపేట గ్రామంలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కేశంపేట గ్రామ నివాసి బంకల కొములయ్య (55), బుధవారం ఉదయం ఉపాధి హామీ కూలి పనికి గ్రామంలోని కొత్త చెఱువు లో ఒండ్రు మట్టి వేయుటకు వెళ్లారు. తిరిగి పని ముగించుకుని ఇంటికి వచ్చి అస్వస్థకు గురయ్యారు వెంటనే కుటుంబ సభ్యులు గమనించి మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి మండల ఇన్చార్జి సత్యశిలా రెడ్డి తెలపగా ,ఆయన వనపర్తి ఎంఎల్ఏ తుడి మేఘ రెడ్డి కి చెప్పారు.వెంటనే తక్షణ సహాయం కింద మేఘన్నా అభయ హస్తం ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. నాగశేషి, వెంకటయ్య గౌడ్, నాగిరెడ్డి, వేణు, బంకల నరసింహ. బంకలలచిన్న, వెంకటయ్య, శీను, కాశన్న, రాంబాబు. మేస్త్రి కురుమయ్య పాల్గొన్నారు

## వైదిక పాఠశాలలో సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన షిటీమ్





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** గురువారం ఉదయం నారాయణపేట జిల్లా కేంద్రంలోని వైదిక పాఠశాలలో వేసవిలో ఫ్రీ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు షి టీం ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ... విద్యార్థులకు షి టీమ్ విధులపై మరియు భవిష్యత్తులో ఉన్నత చదువులపై ఎలా ముందుకు వెళ్లాలని అంశాలపైన అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు సోషల్ మీడియాలో ఎక్కువసేపు కాలక్షేపం కాలక్షేపన చేయకుండా పిల్లలు బాగా చదవాలని, సోషల్ మీడియాలో ఎక్కువసేపు ఉన్న పిల్లలు చదువుపై కాన్సెంట్రేట్ చేయలేరు అని భవిష్యత్తులో నష్టపోయే అవకాశ అవకాశం ఉంది. అలాగే అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు తప్పవు అని వివరించడమైనది. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, ఈవ్ టీజింగ్ గాని ర్యాగింగ్ గాని అమ్మాయిలను ఫాలో అవ్వడం గాని అమ్మాయిలతో అసభ్యంగా మాట్లాడిన వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన చేతుల ద్వారా గాని కంటిచూపుతో గాని సైగలు చేసిన చట్టరిత్త నేరమని ఇట్టి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే విద్యార్థులు అత్యవసర సమయంలో జిల్లా షి టీమ్ నంబరు 8712670398 కాల్ చేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగినట్లయితే డబ్బు రూపకంగా నష్టపోయినట్లయితే వెంటనే 1930 కాల్ చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, షీ టీం సభ్యులు శ్రీదేవి, బాలరాజ్, సమిన తది తరులు పాల్గొన్నారు.

## 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**వంగూరు మేజర్ న్యూస్ :** ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 27 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామి కోరారు. మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో గురువారం కూలీలు ఉపాధి హామీపనులు చేస్తున్న ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు కావలసిన కనీస వసతులను సంబంధిత అధికారులు కల్పించడం లేదని విమర్శించారు. పని ప్రదేశంలో కూలీలకు గాయాలైన పట్టించుకోవడం లేదని వాపోయారు. పెరిగిన ధరలకు అనుకూలంగా కూలీని పెంచాలని అదేవిధంగా 200 పని దినాలు కల్పించి కూలీలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 27వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్యం దశరథం రామస్వామి శేఖర్ వెంకటయ్య సాయిలు, వెంకటమ్మ లక్ష్మమ్మ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న డ్రైవర్, కండక్టర్

### - పోగొట్టుకున్న బంగారాన్ని తిరిగి ప్రయాణికులకు అప్పగింత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ రవీందర్, కండక్టర్ పార్జాన బస్సులో పోగొట్టుకున్న ఆరు తులాల బంగారాన్ని తిరిగి ప్రయాణికులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు. గురువారం డ్రైవర్, కండక్టర్ తెలిపిన వివరాలు బుధవారం కల్వకుర్తి నుండి మహబూబ్ నగర్ వెళున్న ఆర్టీసీ బస్సులో కొత్తకోటకు చెందిన ఫాతిమా అనే ప్రయాణికురాలు జడ్చర్ల లో బస్సు ఎక్కి బంగారం ఉన్న బ్యాగు ను మర్చిపోయి హడావుడిగా మహబూబ్ నగర్ లో దిగి వెళ్లిపోయారని తెలిపారు, మర్చిపోయిన బ్యాగు ను గమనించి కల్వకుర్తి డిపో మేనేజర్ కు అప్పజెప్పినట్లు వారు వివరించారు, ప్రాణికురాలు ఫాతిమా చాలా చోట్ల వెతికి తిరిగి చివరకు ఆర్టీసీ బస్సులో ఎక్కిన విషయం గుర్తుచేసుకొని కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని ని సంప్రదించడం జరిగింది, డిపో మేనేజర్ ప్రయాణికురాలు ఫాతిమను డిపోకు రప్పించి డ్రైవర్ కృష్ణ నాయక్, కండక్టర్ ఫర్జానా, ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకులు సుందర్ ఆధ్వర్యంలో బంగారం ఉన్న బ్యాగును అప్పజెప్పారు, నిజాయితీని చాటుకున్న డ్రైవర్, కండక్టర్ ను డిపో మేనేజర్ అభినందించి ప్రసశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మున్నూరు కాపు సంగం అద్వర్యంలో గోడ పత్రిక విడుదల



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లో గురువారం మున్నూరు కాపు సంగం అద్వర్యంలో గోడ పత్రిక విడుదల చేస్తు పెన్ మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పటేల్ ఎంట్రిపినిర్స్ నెట్వర్క్ అద్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు. అందులో భాగంగా నారాయణపేట మున్నూరు కాపు సంగం వాల్ పేపర్ విడుదల చేస్తూ పెన్ మహోత్సవ కార్యక్రమాన్ని వినియోగించుకోవలని తెలియజేశారు. హోమ్, లైఫ్ స్టైల్, ఫ్యాషన్ లాంటి 100 కు పైగా స్టాల్స్‌తో ఈనెల 25 , 26 వ తేదీల్లో ఉదయం 11%ఖఎ% గంటల నుండి సాయంత్రం రాత్రి 8 గంటల వరకు రాజరాజేశ్వరి గార్డెన్స్ సికింద్రాబాద్‌లో ప్రారంభించబడునని అందరూ సందర్శించగలని సంగం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూతారి వెంకట్రామిరెడ్డి, బండి మల్ రెడ్డి, జొన్నల శుభాష్, సత్యరఘు పాల్, రాంరెడ్డి, బసిరెడ్డి, గంజాయి సతీష్, సంగం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవం

**దేవరకద్ర, కౌకుంట్ల, మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లాలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో గురువారం శ్రీలక్ష్మి నరసింహ స్వామివారి అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కొనసాగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో మహబూబ్ నగర్ జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని పునీతులయ్యారు. భక్తులు ఆ స్వామివారి కరుణ కటాక్ష వీక్షణాలు మన అందరిపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా అర్చకులు భక్తులకు దీవెనలు ఇచ్చారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్ రావు, ఆలయ అర్చకులు, మహిళలు, భక్తులు. కిషోర్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫెయిల్ విద్యార్థులకు చివరి అవకాశం

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం పరిదిలోని డిగ్రీ. ఒకటి,రెండు, మూడవ సంవత్సరం (ఇయర్ వైస్) కోర్సులలో 2009, నుడి 2015వ సంవత్సర మధ్యకాలంలో ప్రవేశం పొంది వివిధ సబ్జెక్ట్ (పేపర్లు)లో ఫైల్ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి ఇదే చివరి అవకాశమని పియు పరీక్షల నియంత్రణ అధికారి డా:రాజ్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ బాక్లాగ్ పరీక్ష ఫీజులను అపరాధ రుసుము లేకుండా జూన్10 వరకు మరియు రూ 200 అపరాదరుసుముతో జూన్ 14 వరకు వారు చదువుకున్న కళాశాలలో చెల్లించాలని తెలిపారు. ఈ నోటిఫికేషన్కు సంబందించిన పూర్తి వివరాలను పియు వెబ్సైట్ నుండి పొందవచ్చు.

## డీజీపీ ఆఫీసు నుండి ఇస్తున్నా కొత్త క్రిమినల్ చట్టాల పై శిక్షణ కార్యక్రమంలో జిల్లా పోలిస్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** గురువారం సాయంత్రం హైదరాబాద్ డీజీపీ ఆఫీసు నుండి అడిషనల్ డీజీపీ (ట్రైనింగ్స్) అభిలాష్ బిస్త్ నూతన పోలీస్ చట్టాలు, కొత్త క్రిమినల్ చట్టాలు జులై నెల నుండి అమల్లోకి రానున్న సందర్భంగా అన్ని జిల్లాల పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొత్త క్రిమినల్ చట్టాల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా నుండి పోలీసు అధికారులు డీఎస్పీలు ఎన్ లింగయ్య, మహేష్ లు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కెఎస్‌పి కాల్వను పునరుద్ధరించాలి

### - కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కోయిల్‌సార్ కాలువను వెంటనే పునరుద్ధరించాలనీ రైతుల కోరిక మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామ శివారులో కొంతమంది రైతులు గుంజ బాలరాజ్, రఘురాం బుచ్చిరెడ్డి, వెంకటన్న, రఘురాం వెంకట్ రెడ్డి, మరి కొంతమంది రైతులు కోయిల్ సార్ లెఫ్ట్ కాలువను అర కిలోమీటర్ దూరం పూడ్చి, కౌకుంట్లకు వెళ్లే రహదారి లేకుండా చేసి, పంటలు పండించుకునేందుకు వాడుకుంటున్నారని కొంత మంది రైతులు అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ రాఘవేందర్ రెడ్డి అధ్యక్షతన రైతులు కోయిల్ సాగర్ కాలువ పూడిక పనులను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల పక్షాన ఆయన మాట్లాడుతూ మండల అధికారులతో పాటు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పూడ్చిన కాలువను, రహదారిని పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవు దూడ మృతి



**మాగనూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని అమ్మపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఈదురుగాలులు ఉరుములతో కూడిన భారీ వర్షం పిడుగుపాటుకు వ్యవసాయ పొలం దగ్గర ఉన్న చిన్న భూషాపోల తిమ్మన్న ఆవు, దూడ మృతి చెందాయి. వాటి విలువ 40000 ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# యువత లక్ష్యాన్ని నిర్ధేశించుకోవాలి

### - తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలి - క్రీడల్లో జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటండి
### - తూడి ఇన్‌ఫ్రా జిల్లా క్రికెట్ టౌర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** యువత లక్ష్యాన్ని ముందుగానే నిర్ధేశించుకుని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకునే విధంగా కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో ఎమ్మెల్యే తల్లిదండ్రులు తూడి వెంకటమ్మ సాయిరెడ్డి ల జ్ఞాపకార్థంగా ఎమ్మెల్యే సోదరుడు తూడి ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ తూడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టౌర్నమెంట్‌ను ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు మార్గానికి స్వస్తి చెప్పి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమయంఎంతో విలువైనదని ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని, క్రీడల్లో అత్యున్నతంగా రాణించి వనపర్తి నియోజకవర్గానికి, జిల్లాకు ప్రపంచస్థాయిలో పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. క్రీడలతో పాటు యువత చదువులో కూడా ముందుండాలని, తల్లిదండ్రులను దైవంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, సాయిచరణ్ రెడ్డి, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రఘు ప్రసాద్, మండల నాయకులు సత్యారెడ్డి, రాంచంద్రారెడ్డి, చెన్నకేశవులు, గౌని వెంకటేశ్వర్ రెడ్డి, దామోదర్, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, రాధాకృష్ణ, పుట్టమోని నారాయణ, రామకృష్ణారెడ్డి, నాగేష్ యాదవ్, చిన్నమందడి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పై నిరాధారణ ఆరోపణ చేస్తే సహించేది లేదు

### - గత ప్రభుత్వంలోనే టెండర్ పనులు మొదలు - ఆరోపణ చేసే ముందు ఆధారం ఉండాలి
### - పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులతో విచారణ చేపట్టాలి
### - కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.రాఘవేందర్ రెడ్డి



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** ఒక ఎమ్మెల్యే పై ఆరోపణ చేసే ముందు ఆధారం ఉండే విధంగా చూసుకోవాలి నోరు ఉందని ఎట్లా పడితే అట్లా ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహించరని కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామ శివారులో చెక్ డ్యాం పనులు గత ప్రభుత్వంలోనే ప్రారంభమైనవి,గతపాలనలోనేటెండర్‌వేశారు.టెండర్‌దారుడేపనులు ప్రారంభించారు. ఆ విషయం తెలుసుకోకుండానే స్థాయి మరిచి బీఎస్పీ వ్యక్తి బసిరెడ్డిసంతోష్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ పై నాణ్యత లేకుండా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కు సహకరిస్తున్నారని ఆరోపణ చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులకు, క్వాలిటీ కంట్రోల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లలి తప్ప ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న జిఎంఆర్ పై ఆరోపణ చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఆధారం లేకుండా నిందారోపణాలు చేస్తే కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహంకు గురికావాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ డిఈ చందు వివరణ కోరగా పనులు నిబంధనలకు అనుగుణంగానే కొనసాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్ కేవీయన్ రెడ్డిని వివరణ కోరగా నిబంధనలకు అనుగుణంగానే నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా సంబంధిత అధికారుల సమక్షంలోనే కాంక్రీట్ పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు. గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సుదర్శన్ ,కాంతి రెడ్డి, నెల్లి మధు, మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు

### - నల్ల బెల్లం, పట్టిక, నాటు సారా - పట్టివేత, కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన మాట్లాడుతూ నాటు సారా రహిత తెలంగాణలో భాగంగా ఆగస్టు నెలాఖరులోగా నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నల్ల బెల్లం, పట్టిక, నాటు సారాను కల్వకుర్తి ఎక్సైజ్ పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన దాడులలో పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు, వంగూరు మండలంలోని కిష్టంపల్లి తండాలో నిర్వహించిన దాడుల్లో 19 లీడర్ల నాటు సారా, ఒక టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని రెండు కేసులు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు, అదేవిధంగా కల్వకుర్తి శివారు కొట్ర జంక్షన్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీల్లో డిండి మండలం చెరుకుపల్లి కి చెందిన కృష్ణ, అమ్రాబాద్ కు చెందిన రవి లు టాటా ఏసీ ట్రాలీ ఆటోలో కల్వకుర్తి మండలం తర్నికల్ కు చెందిన జగన్ కోసం కర్ణాటకలోని బీదర్ నుండి 70 బ్యాగులు నల్ల బెల్లం (2100 కిలోలు), 30 కిలోల పట్టిక తరలిస్తుండగా పట్టుకున్నట్లు సిఐ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు, వాహనం స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ శారద, స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏ టీం ఎస్సై సాయి కిరణ్ రెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పట్టణంలోనిశంకర్‌గంజ్‌కాలనీలోఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవ వేడుకలను తిలకించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, డా. పగిడాల శ్రీనివాస్ , కౌన్సిలర్ బ్రహ్మయ్య చారి ,నాయకులు లక్కాకుల సతీష్, ఎస్ ఎల్ ఎన్ రమేష్, నక్క రాముడు, చుక్కరాజు, పానుగటి రంజిత్,లతీఫ్, మన్యం కొండా, కిరణ్, ఖాజా బాబా, సుక్కయ్య పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఐఈవో



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి డీఐఈవో మద్దిలేటి గురువారం పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సీఎస్ , డీవో స్ లను పరీక్ష ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

## బుద్ధ పూర్ణిమ జయంతి వేడుకలు



**కొత్తపల్లి మేజర్‌న్యూస్:** బుదపూర్ణిమ జయంతి వేడుకలను కొత్తపల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యం అధికారం ఉండి వాడే కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుధుడు ఆలోచించారు. వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. సమాజంలో అసహనం అసూయ పెరిగిపోతున్నాయన్నారు. సమాజంలో స్వర్థలు ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరము. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నరేష్, చందు, రామకృష్ణ, అనూష, శ్యామలయ్య, సరోజ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కనకాద్రి జాతర మహోత్సవాలు





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో గురు పౌర్ణమి రోజు కనకాద్రీ జాతర మహోత్సవాలు జారుకున్నారు స్వామి వారికి గురువారం సాయంత్రం జెల్దిబిందే స్వామి వారి పల్లకి సేవ అదే రాత్రి తెరు రెట్టపట్ల కార్యక్రమాలు ఉంటాయని గ్రామ యువకులు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## వీధి దీపాలను అమరుస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యూత్ వైస్ చైర్మన్ మందడి రాహుల్ రెడ్డి సలహా సూచనల మేరకు అచ్చంపేట మండలం మన్నేవారిపల్లి గ్రామంలో వీధి దీపాలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీధిలైట్ల ఏర్పాటు కు సహకరించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ వైస్ చైర్మన్. మందడి. రాహుల్ రెడ్డికి మరియు గ్రామ కమిటీ సభ్యులకు. సీనియర్ నాయకులకు. యువజన కాంగ్రెస్ నాయకులకు. ఎన్ఎస్‌యుఐ నాయకులకు ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం మైనారిటీ వర్గాలకు సంబంధించిన సభ్యులకు. గ్రామంలో ఉన్న వివిధ కులాల పెద్దలకు. యూత్ సభ్యులకు. పేరుపేరునా ప్రతి ఒక్కరికి మన్నె వారి పల్లి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# కన్నుల విందుగా నడిగడ్డ ఇలవేల్పు బీచుపల్లి అంజన్న రథోత్సవం

- రథోత్సవానికి తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- అంజన్న నామ స్మరణతో మారుమోగిన బీచుపల్లి పురవీధులు







**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి లో నడిగడ్డ ఆరాధ్య దైవం అంజన్న రథోత్సవం అంగరంగ వైభవంగా గురువారం వేలాదిమంది భక్తులం మధ్యలో రథోత్సవం జరిగింది. బీచుపల్లి పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు కృష్ణ తుంగభద్ర అంతర్వేది సీమలో వెలిసిన బీచ్పల్లి 16వ శతాబ్దంలో స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించిన వ్యాసరాయలు. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజు స్వామివారి రథోత్సవాన్ని అశేష భక్తజనం మధ్య జరుపుకుటారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు వనపర్తి మహబూబ్నగర్ నాగర్‌కర్నూల్ నారాయణపేట జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాలైన కర్నూల్. రాయచూర్ జిల్లాల ప్రజలు పెద్ద సంఖ్యలో రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు 16వ శతాబ్దం నుంచి నేటి వరకు ఆంజనేయస్వామి ఆలయంలో వాల్మీకులే పూజారులు గా ఉండడం విశేషం. మండలంలోని చుట్టుపక్కల గ్రామాలైన తిమ్మాపురం. ఎర్రవల్లి. కొండేరు. జింకలపల్లి. షేక్ పల్లి. గార్లపాడు. ఆయా గ్రామాల ప్రజలు తెల్లవారు జామునే తమ ఎడ్ల బండ్లను ముస్తాబు చేసుకొని కుటుంబ సమేతంగా బీచు పల్లి పుణ్యక్షేత్రానికి చేరుకుని పవిత్ర కృష్ణా నదిలో కుటుంబ సమేతంగా స్నానాల ఆచరించి కొత్త కుండలో కుడుములు చేసి స్వామివారికి నైవేద్యంగా పెట్టుకుని తమ భక్తిని చాటుకుంటారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న భక్తుల అపార నమ్మకం. భక్తులు తలనీలాలు సమర్పించి భక్తులు తమ పిల్లలకు బీచుపల్లి బిసన్న భీమేష్ తదితర పేర్లు పెట్టడం ఆనవాయితీ. 44వ జాతీయ రహదారి ప్రక్కన పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లి అంజన్న గుడి ఉండడంతో వివాహాలకు ఈ క్షేత్రం పవిత్రంగా భావిస్తారు బ్రహ్మోత్సవాలు మొదలైన నాటి నుండి నెలరోజులపాటు భక్తులు సందడితో ఆలయం భక్తులతో కిటకిట లాడుతుంది.

# దత్తత తీసుకున్న ఎర్ర పెంట అభివృద్ధికి నైస్ సంస్థ చేయుత

- ఐదేళ్లపాటు చెంచు కుటుంబాలకు ప్రతి నెల రు.3500 లతో సరుకుల పంపిణీ కార్యాచరణ
- చెంచు గిరిజనులకు నిత్యవసర సరుకులు పంపిణీ





**లింగాల, మేజర్ న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల ఎర్ర పెంటలో అడవి తల్లి ఒడిలో జీవనం సాగిస్తున్న చెంచు గిరిజనుల అభివృద్ధికై అండగా నిలుస్తూ దత్తత తీసుకున్న ఎర్ర పెంటలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు నీడీ ఇల్లిటరేట్ చిల్డ్రన్ ఎడ్యుకేషన్ (నైస్) వ్యవస్థాపక కార్యదర్శి పూర్ణచంద్రరావు అన్నారు.గురువారం ఎర్రపెంటలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న 100 చెంచు కుటుంబాలకు రు. 3,500 విలువగల 15 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఆరోగ్యాన్ని పెంపొందించుటకు మిల్లెట్స్ పౌడర్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో జీవించే చెంచు గిరిజనులు అన్ని రంగాలలో రాణించే విధంగా తమ సంస్థ చేయూత అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా పౌష్టికాహారానికి దూరమై దుర్భర జీవనాన్ని సాగిస్తున్న చెంచు గిరిజనులకు నిత్యవసర సరుకులను అందజేసేందుకు మూడు కోట్ల రూపాయలతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. అందులో భాగంగానే ఎర్రపెంటలోని చెంచు గిరిజన కుటుంబాలకు ప్రతినెల రు.3500 విలువ గలిగిన నిత్యవసర సరుకులను ఐదేళ్లపాటు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. వీటిలో 25 కిలోల బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు ఉంటాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల పాత్ర ఎక్కువగా ఉండాలని అన్నారు. భవిష్యత్తులో ఈ గ్రామం అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సిసిద్ధిస్తుందని అన్నారు. చెంచులు వ్యసనాలకు బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మద్యపానానికి దూరం చేయడానికి తమ సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. వెనకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని అన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని చెంచులు తమ పిల్లలను చదివించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత తోనే అంటురోగాలను నిర్మూలించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, చెంచు నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు జరగాలి

## - జిల్లా ఆడిషనల్ కలెక్టర్ సీతారామరావు



**చారకొండ, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారికొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా ఆడిషనల్ కలెక్టర్ సీతారామరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం, మండలంలోని జూపల్లిలో రైతువేదికలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫర అధికారి స్వామికుమార్, తహసీల్దార్ కేసీ ప్రమీలతో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామరావు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి దాన్యాన్ని తీసుకొచ్చేటప్పుడు తాలు, వడ్డిపోసలు లేకుండా జాగ్రత్తలు తీసుకోని తేమశాతం ఉండే విధంగా తీసుకోని రావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యాన్నికి సంబంధించిన రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయరాదని అధికారులకు సూచించారు. క్వింటాలు వరి ధాన్యానికి ప్రభుత్వం రూ.2,203 గిట్టుబాటు ధర కల్పిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మహమ్మద్ నబి, పీఏసీఎస్ సీఈవో వెంకటయ్య, భీమయ్యగౌడ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా జరిగిన పూజలు



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** వైశకాశుద్ధపౌర్ణమి పురస్కరించుకొని గురువారం సత్యనారాయణ స్వామి ఆలయం లో వెంకటేశ్వర స్వామి పల్లకి, శ్రీవారు వివాహం, సత్యనారాయణ స్వామి వ్రతం, రాత్రి తేరు మధ్యాహ్నం భోజనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చింత జయశ్రీ పాడిన భక్తి సంగీతం లో పంచారత్న కీర్తన లు, తిల్లనా, రాగమాలిక, అన్నమయ్య కీర్తన లు తను, తన స్టూడెంట్స్ తో కీర్తన లు పాడి భక్తులను అలరించినారు.

## బావిలో మహిళ మృతదేహం లభ్యం



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంబటిపల్లి శివారులో మహిళ మృతదేహం బావిలో లభ్యమైన సంఘటన గురువారం తీవ్ర కలకలం రేపింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన పార్వతమ్మ (42) వనపర్తి జిల్లా రేవల్లి గ్రామానికి చెందిన ఆనందుతో 20 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఆమెకు సంతానం కలగకపోవడంతో ఆమె భర్త భాగ్యలక్ష్మి తో రెండవ వివాహం చేసుకున్నాడు. గత ఐదేళ్ల క్రితం ఆనంద్ మరణించడంతో అతని ఇద్దరు భార్యలు తరచుగా ఆస్తి పంపకాలపై గొడవ పడుతుండేవారు. అందులో భాగంగానే ఈనెల 4వ తేదీన ఆనంద్ రెండవ భార్యతో గొడవపడిన పార్వతమ్మ అంబటిపల్లి పుట్టింటికి వచ్చింది. తన సవతి తో ఇల్లు వివాదంలో ఉందని తనకు ఇల్లు కట్టించి ఇవ్వమని అన్నకు కోరింది. తనకు కొంత సమయం కావాలని అన్న బదులు ఇవ్వడంతో తనను చూసుకునే వారు ఎవ్వరు లేరని చెబుతూ ఇంటి నుంచి వెళ్లిపోయింది. తరచుగా గొడవపడి రేవల్లి నుండి పుట్టింటికి రావడం తన అన్నతో కూడా గొడవపడి వెళ్లడం జరుగుతుండెదని తెలిపారు. కాగా గ్రామ శివారులోని యాపట్లకు వెళ్లే మార్గాన గల వ్యవసాయ పొలంలోనీ బావిలో ఎప్పటి మాదిరిగానే ఈత కొట్టడానికి వెళ్లిన వారికి ఆమె మృతదేహం నీళ్లలో తేలియాడుతూ కనిపించింది. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి పంచారామ నిర్వహించారు. మృతురాలి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## గుండెపోటుతో గీత కార్మికుడు మృతి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని కారుకొండ గ్రామం లో బుధవారం రాత్రి లక్ష్మయ్య గౌడ్ (60) అనే గీత కార్మికుడు గుండెపోటుతో చనిపోయాడని గురవారం కటుంబీకులు తెలిపారు. గ్రామంలో కులవృత్తి ఐన కల్లు గీత కార్మికుడిగా పనిచేసుకుంటూ కుటుంబ పోషణ సాగిస్తున్న లక్ష్మయ్య గౌడ్ అకాల మరణంతో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రావ స్తులు కోరారు.

## పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే విజయుడు



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** ఇటిక్యాల మండల పరిధిలోని కొండేరు గ్రామా బీసన్న కుమారుడు ప్రభుదాస్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు మరియు శనగపల్లి గ్రామానికిచెందిన బోయ లింగన్నగురువారం కర్నూల్లోనిఆసుపత్రిలో పరామర్శించారు డాక్టర్లను యోగక్షేమల గురించి అడిగి తెలుసుకున్నారు నాణ్యమైన మెడిసిన్స్ ఇవ్వాలని కోరారు ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## కరెంటు స్తంభాలు ఒరిగిపోయాయి ప్రజలు జర జాగ్రత్త



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండలం సమీపంలో చిన్న తాండ్రపాడు రోడ్డు బ్యాళ్ళ మిల్లు వెనుక కరెంటు స్తంభం ఒరిగి పోయి విద్యుత్తు తీగలు కింద నేలకు అనుకున్నాయి గత రెండు రోజుల నుండి ఇలాగనే ఉంది పశువులు మనుషులు పొలాలకు తిరుగుతూనే ఇలాంటి పరిస్థితులలో తప్పిసరి వాటిపై కాలు వేస్తే అంతే సంగతులు గాలి వనలకు ఎన్నోచోట్ల స్తంభాలు ఒరిగి తీగలు తెగిపోతున్నాయి విద్యుత్ అధికారులు రెండు రోజులుగా ఇలాంటి వాటిని గుర్తించకపోవడం చాలా విడ్డూరంగా ఉంది కనీసం ఎక్కడెక్కడ విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి అనే పర్యవేక్షణ కూడా కరువైందని ప్రజల మండిపడుతున్నారు ప్రాణం నష్టం జరగకముందే విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కరెంటు పోల్స్, తీగలను సరి చేయాలని ప్రజల కోరుతున్నారు.

# ఏకరూప దుస్తులను నాణ్యవంతంగా కుట్టాలి

- దుస్తుల తయారీ బాధ్యత మహిళా సంఘాలకు అప్పగింత
- పాఠశాల పునః ప్రారంభం రోజున విద్యార్థులకు ఒక జత యూనిఫామ్
- మండల విద్యాశాఖ అధికారి చంద్రుడు





**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తువులు నాణ్యవంతంగ కుట్టాలని మండల విద్యాశాఖాధికారి చంద్రుడు అన్నారు. గురువారం లింగాలలోని మండల వనరుల కేంద్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు డిఆర్‌డిఏ సహకారంతో ఎంఈఓ పర్యవేక్షణలో ఏకరూప దుస్తులు అందించేందుకు అవసరమైన వస్త్రాన్ని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, పొదుపు సంఘాల మహిళలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే యూనిఫాంకు సంబంధించిన వస్త్రాలు ఎంపిక చేసిన స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో యూనిఫామ్ కుట్టించేందుకు విద్యాశాఖ, డిఆర్డిఏ శాఖలు చర్యలు చేపట్టిందన్నారు. గతానికి భిన్నంగా ఈ ఏడాది తరగతుల వారిగా విద్యార్థులకు వేరువేరు నమోనాల్లో యూనిఫాంలో కుట్టించేందుకు విద్యాశాఖ మార్గదర్శకాలకు జారీ చేసిందన్నారు. అందుకు అనుగుణంగా తప్పనిసరిగా అదే మోడల్ లోయూనిఫాం లను త్వరితగతిన కుట్టి సకాలంలో పాఠశాల పునః ప్రారంభం రోజున ఒక జత యూనిఫామ్ ఇచ్చేందుకు సిద్ధం చేయాలని సూచించారు. యూనిఫాంలో కు సంబంధించి విధివిధానాలను వివరించారు. 1 నుంచి 3 తరగతుల బాలికలకు బాడీ ఫ్రాక్లు, షర్టుకు సంబంధించి కొలతలతో సహా నిర్దేశించిన రీతిలోనే ఉండాలనే షరతు విధించిందన్నారు. 4,5 తరగతుల వారికి స్కర్టులు, చొక్కాలకు రెండు జేబులు, భుజాల పై క్లాకులు,రెండు చేతులకు క్లిప్పులు ఉండేలా నిబంధన పెట్టారని తెలిపారు.6 నుంచి 12 తరగతుల వారికి పంజాబి డ్రెస్సులు కుట్టి ఇవ్వాలని ఆదేశించారు. డ్రస్సులకు హ్యాండ్ క్లిప్స్, కాలర్ నెక్ పట్టి, డ్రెసైపైన వాస్కోటు ఉండాలని సూచించారు. బాలురలకు ప్యాంట్లు, నిక్కర్లు గతంలో మాదిరిగానే ఉండాలని సూచించారు.మండలంలో 32 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం 2,126 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని తెలిపారు.వారిలో బాలురు 1007 బాలికలు1119 మంది ఉన్నారు. ఒక జత యూనిఫాం కొట్టినందుకు 50 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. విద్యార్థికి రెండు జతలు చొప్పున యూనిఫామ్ ఇవ్వనుండగా పాఠశాల తొలిరోజు జూన్ 12న విద్యార్థులకు కనీసం ఒక జాత ఏక రూప దుస్తులను ఇవ్వడానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు కుట్టు ద్వారా స్వయం ఉపాధి అవకాశంతో పాటు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ డిపిఎం శ్రీనివాసులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వనజ, ఏపిఎం బాలస్వామి, హైస్కూల్ హెచ్ఎం శేఖర్ పాల్గొన్నారు.

# క్రీడలతో ఏదైనా సాధ్యం

- యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ బి.ఎస్ ఆనంద్



**మానవపాడు మేజర్ న్యూస్ :** క్రీడలతో దేశ ఖ్యాతి చాటడంతో పాటు ఏదైనా సాధించగల అనే మనోధైర్యం ఉంటుందని జోగులాంబ గద్వాల జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ బి.ఎస్ ఆనంద్ అన్నారు. గురువారం మానవపాడు మండల కేంద్రంలో వాలీబాల్ సమ్మర్ క్యాంప్ శిబిరాన్ని జిల్లా అధికారులు వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు విజిట్ చేశారు. సమ్మర్ క్యాంప్ చాలా అద్భుతంగా ఉందని చాలామంది విద్యార్థులు వాలీబాల్ క్రీడను నేర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మానవపాడు మండల కేంద్రానికి వాలీబాల్ క్రీడకు చాలా సంబంధం ఉందని., ఎన్నో ఏళ్లుగా ఇక్కడ వాలీబాల్ ఆడుతూ రాష్ట్రస్థాయి వరకు ఎదిగిన క్రీడాకారులు ఉన్నారని గుర్తు చేశారు. చాలామంది క్రీడాకారులు పోలీసులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. పత్రికా విలేకరులు కూడా ఇక్కడ నిర్వహించే ప్రతి క్రీడను ఆస్వాదిస్తూ సమాజానికి తెలియజేసే విధంగా ప్రచురణ చేస్తూ సహకరిస్తున్నారని తెలియజేశారు. సమ్మర్ క్యాంపు పూర్తి అయిన తర్వాత రాబోయే రోజుల్లో మనోపాడు వేదికగా అద్భుతమైన టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో హాజరై జిల్లా అధికారులను ఘనంగా సన్మానించారు. సమ్మర్ క్యాంప్ నిర్వహించి తమ గ్రామ విద్యార్థులను ఆదరించిన జిల్లా కలెక్టర్ రితీరాజ్ గారికి అదేవిధంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మర్ క్యాంపుకు వచ్చిన క్రీడాకారులకు ఆంద్రిచెట్టు రాముడు 40 జతల క్రీడా దుస్తులను తన తమ్ముడు జయరాముడు జ్ఞాపకార్థం అందించారు. అనంతరం వాలీబాల్ సీనియర్ క్రీడాకారులను కూడా ఘనంగా సన్మానించుకున్నారు. ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్, జిల్లాఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిసన్న, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహరాజు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రజనీకాంత్ కోకో అసోసియేషన్ కార్యదర్శి ఆనంద్, రఘు, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు రఘురెడ్డి, తులసిరామ్, మల్లికార్జున్, ఈరన్న, కిషోర్ శ్రీరాములు, సాధిక్, నాగేంద్రం, పరమేష్, శ్రీను, చంద్రన్న, దామోదర్ రెడ్డి, సమ్మర్ క్యాంప్ పిటి రాముడు, రాంబాబు, క్రాంతి, కిషన్, ప్రసాద్ పరమేష్, వెంకటేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి- దీనంగా చూస్తున చిన్నారులు

- వారికి అండగా ఎమ్మెల్యే ఉంటానన్న ఎంఎల్ఏ తూడి మెఘా రెడ్డి





**రేవల్లి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదం లో గాయపడి మృతి చెందిన వ్యక్తి , ఈ విషయం తెలియని చిన్నారులు తండ్రి వస్తాడని ఎదురు చూస్తున్నారు,కానీ వారికి ఏం తెలుసు తమ తండ్రి ఇక తిరిగి రాని లోకాలకు వెళ్ళాడని , ఆ ముగ్గురి చిన్నారుల ఆనందానికి దూరం చేసింది,దీనికి కారణం ఒక రోడ్డు ప్రమాదం. ఈ హృదయ విదరక విషయం అందరి హృదయాలను కలిచివేసింది. ఈ సంఘటన మండల పరిధిలోనీ గొల్లపల్లి గ్రామంలో జరిగింది.గ్రామానికి చెందిన బోయ బొగ్గు బాల పీర్ (36) వ్యక్తి తన భార్య బాలిశ్వరి తో కలిసి ఈనెల 19న మున్ననూర్ గ్రామంలో తన బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్ళారు,తిరిగి తన సొంత గ్రామానికి బైక్ పై వస్తుండగా, కేశంపేట్ గ్రామం గేట్ బస్టాండ్ సమీపంలో రోడ్డు పై అదుపు తప్పి క్రింద పడి తీవ్రంగా గాయపడ్డాడు.అతను అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు మహబూబ్ నగర్ ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు.అక్కడ నాలుగు రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందాడు.మృతుడు బాల పీర్ కి ముగ్గురు సంతానం.వారిలో పెద్ద కూతురు శ్రీలేఖ (7)సం, కుమారుడు శరత్ (5)సం,చిన్న కూతురు నిహారిక (3) సం వయస్సు ఉన్న పిల్లలు ఉన్నారు.తీవ్ర గాయాలై తండ్రికి ఏమైందో తెలియని చిన్నారులు తండ్రి కోసం నిరీక్షిస్తున్నారు.తండ్రి మరణించిన విషయం తెలియని ,ఎం జరిగిందో తెలియక బిక్కమొహం వేసుకుని చూస్తున్న పిల్లల పరిస్థితిని చూసి చుట్టుపక్కల వారు కన్నీరు పెట్టుకున్నారు. ఇట్టి విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు స్థానిక ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు కలిసి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి తో జరిగిన సంఘటన తెలిపి, ఆ చిన్నారులకు తగు సహాయం చేయాలని కోరగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి 5000 ఆర్థికసాయం అందజేసి, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పిల్లల పై చదువుల కోసం గురుకుల పాఠశాల లో చేర్పిస్తానని,అందుకు ఆ చిన్నారులకు అయ్యే ఖర్చులు కూడా భరిస్తామని చెప్పారు.ఇదే కాకుండా ప్రభుత్వం తరపున ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.కాగా హృదయవిదారక సంఘటన చూసి మనస్సు చలించి మానవతా దృక్పథంతో గ్రామ మాజీ సర్పంచులు భాస్కర్ రావు, సునీల్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ సుమారు 30వేల వరకు ఆ చిన్నారులకు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ చిన్నారులకు అండగా శేఖర్ రావు, సురేష్ గౌడ్, మల్లేష్, సుధాకర్ యాదవ్, నాగి రెడ్డి, వెంకట స్వామి గౌడ్, నిరంజన్, ఎల్ల స్వామి, శాంతయ్య, ప్రేమయ్య, కృష్ణారావు, బొజ్జలయ్య, బోయ భాస్కర్, బోయ విజయ వర్ధన్ గ్రామస్తులు నిలిచారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



**పెద్దమండడి, మేజర్‌న్యూస్:** జగత్‌పల్లి గ్రామంలో భార్యభర్తల మధ్య కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై అంజి (36) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం వెలుగు చూసింది. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జగత్‌పల్లి గ్రామానికి చెందిన ఎంట్ల అంజి మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. 2010 లో రాయిగడ్డ కు చెందిన సుజాత అనే మహిళతో వివాహం కాగా , వారికి ఇద్దరు సంతానం కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాల నుంచి భార్యభర్తల మధ్య గొడవల కారణంగా కాపురానికి దూరంగా ఉంటున్నారు. తాగుడుకు బానిసైన అంజి బుధవారం గ్రామ సమీపంలోని సుదర్శన్ రెడ్డి వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది. మృతుని తల్లి ఎంట్ల నారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## కార్వంగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా శాన్వాజ్ బేగం బాధ్యతల స్వీకరణ



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** కార్వంగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా శాన్వాజ్ బేగం గురువారము మండల విద్యాధికారి చంద్రుడు చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గతంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన కృష్ణయ్య ఇటీవల పదవి విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ఉపాధ్యాయులు, మండల విద్యావనుల కేంద్రం సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## పశ్చిమ బెంగాల్ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం: వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ముస్లిం ఉపకులాల కు ఇచ్చిన ఓబీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు ఇవ్వడంతో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప హర్షం వ్యక్తం చేశారు.గురువారం వెన్నచేడ్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మతపరమైన రిజర్వేషన్లను భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది అని అన్నారు. బెంగాల్ ప్రభుత్వం ముస్లిం ఉప కులాలను ఓబీసీలుగా గుర్తించి తీసుకువచ్చిన ఉత్తర్వులు చట్ట విరుద్ధమని హైకోర్టు తీర్పుతో ముస్లింల ఓబిసి రిజర్వేషన్లను రద్దు చేయడం బెంగాల్ ప్రభుత్వానికి చెంపపెట్టు అని అన్నారు. బిజెపి నాయకులు విజయ్ కుమార్,బాలయ్య, బాల్ రాజ్,నరేందర్,కిష్టారెడ్డి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం ఐదు వేలు సాయం



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఇప్పోనిబావి గ్రామంలో ఆంజనేయం స్వామి దేవాలయ ప్రాంగణంలో గుడి గోపురం ధ్వజ స్తంభం పుణః ప్రతిష్ట కార్యక్రమానికి ఆ గ్రామ పెద్దల సమక్షంలో తీగలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నెత్తి కొప్పుల ఆశన్న తన వంతు సాయంగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం కోసం కృషి చేసిన వారిలో ఉండిపోయారు.తాను పేద కుటుంబంలో పుట్టిన గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ధీమా వ్యక్తంచేశారు.ఆంజనేయ స్వామి ఆశిస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆంజనేయ స్వామిని వేడుకున్నాడు.

## అదుపుతప్పి ఆటో బోల్తా, పలువురికి గాయాలు





**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మండల పరిధిలోగల శ్రీ ఉమామహేశ్వర దేవస్థానానికి గురువారం అచ్చంపేట మండలం, పులిజాల, తాడూరు గ్రామానికి చెందిన భక్తులు శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఘాట్ రోడ్డు మలుపు వద్ద వారు వెళుతున్న వారు వెళుతున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడటంతో మహిళలకు గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్‌వారి సిబ్బందితో ప్రమాదవస్థలం వద్దకు వచ్చి 108 వాహనానికి సమాచారం ఇచ్చి అచ్చంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎవరికి ఎలాంటి ప్రాణాపాయ పరిస్థితి లేదని స్వల్ప గాయాలతో స్వామివారి దయవల్ల బయటపడ్డారని చైర్మన్ అన్నారు.

## మహిళా సంఘాలకు విద్యార్థుల యొక్క ఏకరూప దుస్తుల క్లాత్ అందజేత





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం లో గురువారం ఉదయం 11 గంటలకు మండల విద్యాధికారి చంద్రుడు అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు అన్ని గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, ప్రతినిధులతో మాట్లాడి తీర్మానం చేయడం జరిగింది. ఇట్టి ఏకరూప దుస్తులను విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభమైన నాటికి అన్ని పాఠశాలల విద్యార్థులకు అందించాలని మండల విద్యాధికారి చంద్రుడు వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి, మల్లికార్జున్ మరియు మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు నిరంజన్, మహిళా సంఘాల అధ్యక్షులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## యూనిఫాం సకాలంలో అందించాలి - డిపిఎం గోరటి లక్ష్మయ్య



**అమ్రాబాద్ మేజర్ న్యూస్** స్కూల్ విద్యార్థులకు యూనిఫాం సకాలంలో అందించాలని డిపిఎం గోరటి లక్ష్మయ్య ట్రైలర్లకు సూచించారు. గురువారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బాలకిషన్ ఆధ్వర్యంలో యూనిఫాం క్లాత్ ను టైలర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ హెచ్ఎం, గ్రామ సంఘం లీడర్ల సమక్షంలో టైలర్ లు అగ్రిమెంట్ చేసుకోవాలని, క్లాత్ అందిన 15 రోజుల్లో దుస్తులు విద్యార్థులకు అందించేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి కొలతలను సక్రమంగా తీసుకుని సూచించిన నమూనాలో దుస్తులు కుట్టాలన్నారు. నాణ్యమైన దారం, గుండీలు వాడాలని, డబుల్ స్టిచింగ్ ఖచ్చితంగా చేయాలన్నారు. అమ్రాబాద్ మండల పరిధిలో మొత్తం 49 స్కూల్స్ 1048 బాయ్స్, 986 గర్ల్స్, పదర మండల పరిధిలో 21 స్కూల్స్, 550 బాయ్స్, 589 గర్ల్స్ యూనిఫాం లకు సంబంధించి క్లాత్ అందినట్లు తెలిపారు. రేపటి నుండి అన్ని గ్రామాల్లో స్టిచింగ్ స్టార్ట్ చేయాలని సూచించారు. అమ్రాబాద్ లో 20 మంది టైలర్ రెండు సెంటర్లలో, పదర 10 మంది టైలర్ లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలకిషన్, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఇమ్మడి మస్తనమ్మ, ఎపిఎం లు రామ్ రెడ్డి, ఈశ్వర్, టైలర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్స్ జారీ చేయాలి : పిఆర్‌టియు తెలంగాణ

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వలేదని, వెంటనే వాటిని జారీ చేస్తూ అందరికీ 5 రోజుల ఆర్జిత సెలవులను(ఈఎల్ఎస్) మంజూరు చేస్తూ మార్గదర్శక ఉత్తర్వులు విడుదల చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ గుగులోత్ రవి నాయక్ ను పీఆర్టీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి సింగ్ ఆధ్వర్యంలో జిల్లా బృందం ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంగా పీఆర్టియూటీజీ జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్ లు కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తో వారు మాట్లాడుతూ పీఓ, ఏపీఓలుగా పనిచేసిన వారికి 5 రోజులు, ఓపిఓలుగా పనిచేసిన వారికి 4 రోజుల ఆర్జిత సెలవులు మంజూరు చేయవలసిందిగా కోరారు.దీనిపై కలెక్టర్ గుగులోత్ రవి నాయక్ స్పందించి వెంటనే అందరికీ అటెండెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందిగా కలెక్టరేట్ ఏఓ శంకర్ కి సూచించడం జరిగింది.ఈ ప్రాతినిధ్య సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు ఆనంద్ రెడ్డి, జీఎల్ ప్రభాకర్(కోయిల్ కొండ),జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఖదీర్ పాషా(మహబూబ్ నగర్ రూరల్)శ్రీనివాస్(నవాబ్ పేట) నవాబ్ పేట మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు అటెండన్స్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ రవి నాయక్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్ మాట్లాడుతూ పీ వో, ఏపీవోలకు 5 రోజులు, ఓ పి ఓ లకు 4 రోజులు, పోస్టల్ బ్యాలెట్ విధులు నిర్వర్తించిన వారికి పనిచేసినన్ని రోజులు అటెండన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరారు. ఎన్నికల మరుసటిరోజు కూడా రెన్యూమరేషన్ చెల్లించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్సిములు, జిల్లా కోశాధికారి వి. భాస్కర్, జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్, జ సభ్యులు ఖాదరయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం - కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అసెంబ్లీ ఇంచార్జి సురేందర్ గౌడ్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ప్రజలకు అన్ని విధాలా అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్చర్ల అసెంబ్లీ సేవా దళ్ ఇంచార్జి సురేందర్ గౌడ్ అభిప్రాయబడ్డారు.గురువారం మీడియా ద్వారా మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ హవా కొనసాగుతోంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన నచ్చి మండలంలోని పలు గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు అని తెలిపారు.మహబుబ్ నగర్ జిల్లా పరిధిలోని రెండు పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు.ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వంశీ చంద్ రెడ్డి,మల్లు రవి లను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించబోతున్నారని ఆశా భావం వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా జటప్రోలు సంస్థానంలోని శ్రీశ్రీశ్రీ మదన గోపాల స్వామి వారి రథోత్సవం(తేరు)





**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** ఈరోజు పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు సంస్థానంలో దేవాలయంలో ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ మదన గోపాల స్వామి రథోత్సవంలో గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులను పొందడం జరిగింది. శ్రీరాజా ఆదిత్య లక్ష్మణరావు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ మదన గోపాల స్వామి వారి రథోత్సవం తేరు దేవాలయంలో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీశ్రీశ్రీ మదన గోపాల స్వామి వారి ఆశీస్సులతో గ్రామ రైతులకు సకాలంలో వర్షాలు పడి పంటలకు మంచి దిగుబడి రావాలి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు,ప్రజలు,యువకులు,వివిధ గ్రామ ప్రజలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 118 సర్వే నెంబర్‌లో కొలతల స్వీకరణ

- సమగ్ర విచారణ అనంతరం నివేదిక అందజేస్తాం
- మహబూబ్నగర్ ఆర్డీఓ నవీన్ కుమార్





**బాలానగర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని వరాహి వెంచర్లో ఉన్న 118 సర్వే నెంబర్ భూమిని వివిధ శాఖల అధికారుల బృందం పరిశీలించింది. గురువారం ఈ మేరకు మైనింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కిషన్, మైన్స్ ఏడి సంజయ్ కుమార్, అసిస్టెంట్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కిషన్ రావు, ఇరిగేషన్ ఈఈ తదితర శాఖల అధికారులు మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తో కలిసి భూమికి సంబంధించిన సమగ్ర కొలతలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. 15 ఎకరాల భూమిని వరాహి వెంచర్ యాజమాన్యం కొనుగోలు చేసి డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టింది. ఈ వెంచర్లో ఇరిగేషన్ కాల్వ, పాటు కాలువను పూడిచి వేశారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల బృందం ప్రాథమిక విచారణ చేపట్టింది. ప్రస్తుతం ఇక్కడ ప్రభుత్వ భూమి ఎంత మేరకు ఉంది, కబ్జాకు గురైన ప్రాంతం ఏది, అలుగు పారే ప్రాంతాన్ని దారి మళ్లించడం, ఇతర ఎలాంటి ఘటనలకు పాల్పడ్డారన్నది విచారణ అనంతరం తెలియజేయడం జరుగుతుందని మహబూబ్నగర్ ఆర్డీఓ నవీన్ కుమార్ మీడియాకు తెలిపారు.

## రైతుల పొలాల్లో విద్యుత్ కేబుల్ వైర్ల చోరీ

**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి రైతులవిద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లను గుర్తుతెలియని దొంగలు అపహరించుకుపోయారు. దాదాపుగా 30 మంది రైతుల పొలాల్లోని విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామాల్లోని రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ఇలాంటి సంఘటనలు ఈ ప్రాంతంలో ఇంతవరకు జరగలేదని ఇదే మొదటి సారి అని రైతులు వాపోతున్నారు. ఇట్టి సంఘటనపై గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధిత రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది.

## తెలంగాణలోనే వనపర్తి పాలిటెక్నిక్‌కు ప్రత్యేక స్థానం ఉంది

- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి కళాశాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తా
- మార్నింగ్ వాక్‌లో పట్టణ వాసులతో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని నడిబొడ్డులో గతంలో రాజవంశీయులు నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల భవనానికి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నదని, కళాశాల భవనం ఇటీవల శిథిలావస్థకు చేరుకున్నదని, వాటి మరమ్మతు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా పాలిటెక్నిక్ కళాశాలలో పట్టణ వాసులతో కలిసి ఆయన ఉదయపు నడక లో పాల్గొన్నారు. పట్టణ వాసులతో పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న పురాతన బావికి జాలి ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుతో పాటు రాత్రివేళలో చీకటి ఉండడం వల్ల సాయంకాలం వాకింగ్ చేసే పట్టణ ప్రజలకు చీకటి వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం వల్ల తక్షణమే స్పందించిన ఆయన ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కళాశాల మైదానంలో క్రికెట్ , ఫుట్ బాల్, షటిల్ ఆడుతున్న క్రీడాకారులతో కాసేపు ఆటలు ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు చీర్ల సత్యంసాగర్, బ్రహ్మచారి, డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎల్ఎన్ రమేష్, మన్యంకొండ, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కేంద్ర బృందం ప్రభుత్వ కార్యాలయాల పనితీరు పరిశీలన



**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన కేంద్ర సర్వీసుల ఏఎస్ఓల బృందం పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తెలిపారు. నాలుగవ రోజు గురువారం మండల కేంద్రంలోని గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్లతో వారి శాఖ పనితీరుపై వివరాలు సేకరించడం జరిగిందని అదేవిధంగా గ్రామాలలోని చౌకధర దుకాణాన్ని సందర్శించి డీలర్ ద్వారా నిత్యావసర సరుకుల సరఫరా గురించి వివరాలు సేకరించినట్లు తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ ను సందర్శించి, ప్రజలకు ఏవిధంగా ఈ సెంటర్ ఉపయోగపడుతుందో అనే సమాచారం సేకరించారు. కొందరు గ్రామ మహిళలతో మరియు రైతులతో మాట్లాడి వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఏ ఎస్ ఓ ల బృందం తో పాటు ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలీసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈ నెల 24 వ తేదిన నిర్వహిస్తున్న పాలీసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ పాలీటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని అన్నారు. విద్యార్థులు ఉదయం 10.00 గంటలలోగా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 11:00 గంటలు దాటిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి ఉండదని స్పష్టం చేసారు. ముఖ్యంగా విద్యార్థులు హెచ్.బి పెన్సిల్, రబ్బర్, షార్ప్ నర్, పెన్ మరియు హాల్‌టికెట్ వెంట తెచ్చుకోవాలన్నారు. ఏవైనా వివరాలు కావలసిన వారు 6301529448 ఎన్.శ్రీనివాసులుని సంప్రదించలన్నారు. గద్వాల్ కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాలలో హాల్ టికెట్ నంబర్ 4404001 నుండి 4404400 వరకు, బాలికల జూనియర్ కళాశాలలో 4403001 నుండి 4403280 వరకు, గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాలలో 4401001 నుండి 4401250 వరకు, ఎం.ఎ.ఎల్.డి ప్రభుత్వ కళాశాలలో 4402001 నుండి 4402700 వరకు నెంబర్లను కేటాయించినట్లు తెలిపారు.

## నేటి నుండి ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

- పకడ్బందీగా ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ - డీఐఈఓ డా.సుమన్




**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్ :** ఈనెల 24 నుంచి జూన్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల పర్యవేక్షణ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా ఉండాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ ఇంటర్ విద్య కార్యాలయంలో స్క్వాడ్ బృందాలకు, కస్టోడియన్లకు పరీక్షల నిర్వహణపై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కన్వీనర్ గా అన్ని అంశాల గురించి చర్చించారు. జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 6585 మంది, రెండవ సంవత్సరం 3719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి5:30 గంటల నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి అంశాన్ని కూలంకశంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మంచి నీరు, ఫ్యాన్లు, లైటింగ్ తదితర సౌకర్యాలు ఏర్పర్చుడాన్ని పరిశీలించాలని అన్నరు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, స్క్వాడ్ బృందాలు, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పెదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456,
9440126456